# శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి గురువాణి !



బ్రహ్మర్షి పత్రీజీ

# " శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి గురువాణి ! "

ఇంతవరకు అనేక ధ్యాన సభలలో అనేకమంది యోగీశ్వరుల, మరి మహాత్ముల ఆత్మజ్ఞాన ప్రబోధాలను అనేక రకాలుగా మనం అర్థం చేసుకున్నాం. " వారందరి ప్రబోధాల యొక్క సత్యం ఒక్కటే " అని తెలుసుకున్నాం. " ఏకం సత్ ! విప్రా బహుధా వదంతి ! " సత్యం ఎల్లప్పుడూ ఒకటిగానే వుంటుంది.

అనేకమంది మహాత్ములు తమ తమ దివ్య అనుభవాలతో సత్యాన్ని అనేక రుచులతో మనకు వడ్డిస్తున్నారు ; వడ్డించారు. అనేక వాసనలతో, గుబాళింపులతో సత్యాన్ని ప్రసాదిస్తారు ; ప్రసాదించారు. ఉన్న ఒక్కగానొక్క సత్యాన్ని ఈ రోజు జగద్గురు శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వాముల వారి యొక్క అత్యద్భుత ప్రబోధాల ద్వారా, వాటి యొక్క అర్థాలను సేకరించుకుంటూ మనలను మనం ఉద్ధరించుకుందాం !

"ఎవరిని వారే ఉద్ధరించు కోవాలి !" - భగవద్గీతలో శ్రీకృష్ణుడు చెప్పాడు.

" ఉద్ధరేదాత్మనాత్మానాం ఆత్మానమవసాదయేత్ !
ఆత్మైవహ్యాత్మనో బంధురాత్మైక రిపురాత్మనః "

- అంటే " ఎవరిని వారే ఉద్ధరించుకోవాలి ; ఒక మనిషి ఇంకొక మనిషిని ఉద్ధరింపజాలడు ". శ్రీకృష్ణుల వారు చెప్పినా, జీసస్ క్రైస్ట్ చెప్పినా, గౌతమబుద్ధుడు చెప్పినా, మరి ఏ కాలంలోని, ఏ లోకంలోని ఏ మాస్టరు చెప్పినా సత్యం ఒక్కటే ! అదేమిటంటే ఎవరిని వారే ఉద్ధరించు కొనవలె ! " You create your own reality ! " " అప్పో దీపో భవ ! " అన్నాడు గౌతమ బుద్ధుడు ! మన సాధన మనం చేయవలె ! మన గుణాలను మనం మార్పు చేసుకొనవలె ! మన జ్ఞానం మనం సేకరించుకొనవలె ! మన పాఠాలను, జీవిత పాఠాలను మనం నేర్చుకొనవలె ! స్వయంకృషితో మనం కడతేరవలె !... ఈ రోజు విశేషంగా శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి మీద మన దృష్టిని సారిద్దాం.

ఈ మధ్యనే నేను కడప జిల్లాలోని " బ్రహ్మం గారి మఠం " వెళ్ళినప్పుడు అక్కడ స్వాముల వారు, మఠాధిపతులు శ్రీ వీరభోగవసంత వేంకటేశ్వర స్వాముల వారు, ఎంతో దయతో వారి యొక్క నవ్య ప్రచురణ " కాళికాంబ సప్తసతి " అని పుస్తకాన్ని నాకు ప్రసాదించడం జరిగింది. మరి నేను ఏప్రిల్, 2003లో, అండమాన్‌కు వెళ్ళినప్పుడు మొట్టమొదటిసారిగా ఆ పుస్తకాన్ని తెరవడం జరిగింది. అందులో వున్న వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి ప్రబోధాలు నన్ను ఎంతగానో ఆకర్షించాయి ! వెంటనే వాటిని రాగయుక్తంగా పాడుకున్నాను ఆ యొక్క అత్యద్భుతమైన పద్యాలను, వాటి అర్థాలను, ధ్యాన ప్రపంచం మొత్తానికి అందించాలని సంకల్పించాను.

తెలుగుజాతికి గర్వకారణమైన శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి యొక్క అత్యద్భుతమైన ప్రబోధాలను పిరమిడ్ ధ్యాన ప్రపంచానికి అందించాలని ఆ రోజే నాకు ఊహ కలిగింది ! "శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాములు వారి ఆశీర్వాదం మనందరి మీదా వుండుగాక అని మనం ఎప్పుడూ అనం ! ఎందుకంటే, " అవి ఎప్పుడూ వుంటాయి " అని మనం తెలుసుకుని వున్నాం కనుక ! "పిరమిడ్ ధ్యాన ప్రపంచం" ఎప్పుడూ ఆశీర్వాదాలు కోరదు! "అవి సదా వర్షిస్తూంటాయని, ఉన్నాయని " తెలుసుకున్నారు - పిరమిడ్ మాస్టర్స్ ! కనుక వీరబ్రహ్మేంద్ర స్వాముల వారిని మనం కలుసుకుందాం వారి యొక్క దివ్య ప్రబోధాల ద్వారా.

" కాళికాంబ సప్తసతి " లోని శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి వారి యొక్క ఒకానొక పద్యం గురించి మొట్టమొదటిగా తెలుసుకుందాం.

*" గురులు శిష్యులెల్ల పరిపాలనాపరుల్*
*పారమార్థికులుగ ప్రబలిరేని*
*సంఘమందు సుఖము శాంతి వర్ధిల్లును*
*కాళికాంబ ! హంస ! కాళికాంబ ! "*

" శ్రీ కాళికాంబ ! సప్తసతి " ని... " కాళికాంబ హంస కాళికాంబ " అనే వారి యొక్క ముద్రతో మనకు శ్రీ వారు ప్రసాదించారు !... "గురులు, శిష్యులు, పరిపాలనాపరులు " ... సంఘంలో అనేక వృత్తుల్లో గురువులున్నారు. వారి దగ్గర నేర్చుకుంటున్న శిష్యులున్నారు. ప్రతి పాఠశాలలోనూ గురువులున్నారు. ప్రతి పాఠశాలలోనూ శిష్యులున్నారు. మరి సంఘాన్ని పరిపాలించే పాలనాదక్షులున్నారు.

ప్రతి ఒక్కళ్ళూ కూడానూ " పారమార్థికులుగా ప్రబలిరేని సంఘమందు సుఖము, శాంతి వర్ధిల్లునంటున్నారు శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి

వారు. ప్రాపంచిక వృత్తులలో ప్రతి ఒక్కరూ కూడానూ ఏదో ఒక వృత్తిలో, గురువుగా, శిష్యుడుగా వున్నవారే ! వ్యాపార వృత్తిలో గురువు, వ్యాపార వృత్తిలో శిష్యుడు, వ్యవసాయ వృత్తిలో గురువు, వ్యవసాయ వృత్తిలో శిష్యుడు, సంగీత గురువు, సంగీత శిష్యుడు, మరి సైన్స్‌లో బాటనీ, జువాలజీలో, జాగ్రఫీలో, హిస్టరీలో గురువులు, అందులో శిష్యులు, అలాగే M.L.A. లు, M.P. లు సర్పంచులు, పరిపాలనాపరులు- " ప్రతి ఒక్కళ్ళూ కూడానూ ఆధ్యాత్మికతను పుణికిపుచ్చుకోవాలి" అంటున్నారు శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి.

... " నేను శరీరం కాదు, ఆత్మ " అని తెలుసుకోవడమే పారమార్థికతను సంతరించుకోవడం ! " నేను కేవలం శరీరమే " అనుకుంటే, " నఖశిఖపర్యంతమే నేను " అనుకుంటే, ఏ గురువు, గానీ, ఏ శాంతి గానీ, తీసుకురాజాలరు" అంటున్నారు, శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి. సంఘంలో సుఖం కావాలన్నా, శాంతి కావాలన్నా 'స్పిరిచ్యువాలిటీ ' అంటే ' పారమార్థికత ' అన్నది మరి తప్పనిసరి, పిరమిడ్ స్పిరిచ్యువల్ సొసైటీ వారు ఈ ప్రపంచాన్నంతా పారమార్థికులుగా చేయడం కోసం, ఉద్భవించినవారు !

వీరబ్రహ్మేంద్ర స్వామి ఎంత చక్కగా చెప్పారో ...! గురువులు, శిష్యులు, పరిపాలనాపరులు అందరూ కూడానూ పారమార్థికులుగా తయారయితే సంఘంలో శాశ్వత సుఖం, శాశ్వత శాంతి వర్ధిల్లుతాయి. పారమార్థికత అంటే ఆధ్యాత్మికత ! ఆధ్యాత్మిక జ్ఞానం !... " నేను శరీరం కాదు, నేను ఆత్మ " అనేది ఏ విధంగా వస్తుంది ? ధ్యాన విద్య ద్వారానే వస్తుంది గదా ! పూజల ద్వారా, వ్రతాల ద్వారా, తీర్థయాత్రల ద్వారా రానే రాదు గదా ! దీనిని గురించే స్వాముల వారు ప్రస్తావిస్తున్నారు.

" భక్తులైనవారు పరిపక్వబుద్ధిచే
ధ్యానమందు నాత్మ నందగలరు ;

ఆత్మ నంద శాశ్వతానంద సుఖ మబ్బు
కాళికాంబ ! హంస ! కాళికాంబ ! "

భక్తులంటే దేవుడు వున్నాడని నమ్మేవారు. ఆస్తికులైనవారు. దేవుడు లేనివాడు. " దేవుడు అనేవాడు ఎక్కడా లేడు ! మట్టి మట్టిలో కలిసిపోతుంది ! గాలి గాలి లో కలిసిపోతుంది ! ఆత్మ అనేది ఎక్కడా లేదు" అనేవాడు నాస్తికుడు. అలా కాకుండా " ఆత్మ అనేది వున్నది " అని - గ్రుడ్డిగా అయినాసరే - నమ్మేవాళ్ళు భక్తులు. ఈ గ్రుడ్డి నమ్మకంతో వున్న భక్తులు వాళ్ళు ఇంకా ఒకానొక పరిపక్వం ద్వారా బుద్ధిని చేకూర్చుకుని " ధ్యానంలో ఆత్మనందగలరు ". ఎంత క్లియర్‌గా చెప్పారో ! ఎంత సుస్పష్టంగా చెప్పారో వీరబ్రహ్మేంద్ర స్వామి !

' భక్తి ' అనేది ఒక మూఢత ! కారణం తెలియని ఒక నమ్మకం ! "ఎవడో పైన వున్నాడు; వాడు నన్ను రక్షిస్తాడు; వాడిని నేను పూజించాలి ; రాళ్ళను మ్రొక్కాలి ; అవును మ్రొక్కాలి ; తులసీచెట్టుకు మ్రొక్కాలి " అనుకుంటారు. కానీ, ఎంతవరకైతే ధ్యానంలో ప్రవేశించకుండా ఆత్మ పదార్థాన్ని అనుభవించరో వారు ఎప్పుడూ కూడానూ శాశ్వతమైన ఆనందాన్ని, శాశ్వతమైన సుఖాన్ని సంపాదించుకోలేరు గదా !

వీరబ్రహ్మేంద్ర స్వామి డైరెక్ట్‌గా పాయింటుకు వచ్చేశారు ! ' ధ్యానం' అనే పాయింట్ ! అక్కడికి రావాలంటే బుద్ధి పరిపక్వం కావాలి. ఎవరైతే " పిరమిడ్ స్పిరిచ్యువల్ సొసైటీ మూవ్‌మెంట్ " కు వచ్చారో - వారు శాస్త్రానికి, ధ్యాన యోగానికి, ధ్యాన అభ్యాసానికి వచ్చారో - వారు పరిపక్వబుద్ధి కలిగి వున్నవారు ! పరిపక్వ బుద్ధి లేనివారు " ధనమే శాంతం" అనుకున్నవారు ! "ధనం లోనే సుఖం" అనుకుంటున్నవారు ! "ధనం లోనే పేరు ప్రతిష్ఠ ఉన్నది " అనుకుంటున్నవారు ! వారు పరిపక్వబుద్ధి లేనివారు ; అపరిపక్వ బుద్ధి వున్నవారు ; అంటే బుద్ధిహీనులు !

ఎంత చక్కగా చెప్పారో శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి ! "ధ్యానమందు నాత్మనందగలరు ". ఒకటి ప్రక్కన ఎన్ని సున్నాలున్నా, ఆ సున్నాల ముందు ఒకటి లేకపోతే ఏమైనా అర్థం వుందా? పర్థం వుందా? వాల్యూ వుందా బ్రతుకుకు? నువ్వు సంగీత కళాకారుడవైనా సితార్ వాద్యగాడివైనా, మరి M.L.A. అయినా, ప్రైమ్ మినిస్టర్‌వైనా దాని ముందు ఈ ఒకటి అనే ధ్యానం లేకపోతే, ఆత్మజ్ఞానం లేకపోతే ఎందుకూ పనికిరాదు నీ సితార్ వాద్యం, నీ M.L.A. గిరి, నీ చీఫ్ మినిస్టర్ గిరి ! మై డియర్ ఫ్రెండ్స్ ! ఎంతటి పొజిషన్ వున్నా లాభం లేదు !

ఎవరైతే ధ్యానంలోకి వస్తారో వారు పరిపక్వబుద్ధి వున్నవారు ! "ధ్యానంలోకి రానివారు బుద్ధి లేనివారు" అని వీరబ్రహ్మేంద్ర స్వాములవారు వక్కాణించి చెప్పారన్నమాట ! ప్రతి మాస్టరూ ఇదే చెపుతాడు ! ధ్యానం అంటే మన లోపలికి మనం వెళ్ళడం ! జీసస్ క్రైస్ట్ ఏమన్నాడంటే "Seek ye the Kingdom of God ; the Kingdom of God is within. దేవుని రాజ్యం లోపల వున్నది ". లోపల వున్న దేవుని రాజ్యంలోకి ప్రవేశించటమే ధ్యానం కదా ! " శాశ్వతానందసుఖమబ్బు " అని చెప్పారు వీరబ్రహ్మేంద్ర స్వామి ! టెంపరరీ సుఖం కాదు, పర్మనెంటు సుఖం అన్నమాట ! శాశ్వతమైన ఆనందం ! డబ్బు, పదవి, పేరు, ప్రఖ్యాతి... "నేను సంగీతం చాలా బాగా వాయిస్తాను... " ఈ విధంగా చాలామంది అనుకుంటారు నిజమే ! సంగీతం చాలా బాగా వాయిస్తే మంచి ఆనందం, సుఖం వస్తాయి ! కానీ శాశ్వతానందం కావాలంటే కేవలం ధ్యానమే శరణ్యం, మై డియర్ ఫ్రెండ్స్

' భక్తి ' అంటే ? దేనిని ' భక్తి ' అంటారు ? రాముడిని కొలిస్తే భక్తియా ? కృష్ణుడిని కొలిస్తే భక్తియా ? జీసస్ క్రైస్ట్‌ను కొలిస్తే భక్తియా ? అల్లాను కొలిస్తే భక్తియా ? "స్వస్వరూపానుసంధానమే భక్తి" అంటున్నారు శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి ! మనకు వేదాలలో కూడా, ఉపనిషత్తులలో

కూడా చెప్పబడింది కేవలం స్వస్వరూపానుసంధానం గురించే !.. "స్వస్వరూపానుసంధానం భక్తిరిత్యభిధీయతే "– దీనినే వీరబ్రహ్మేంద్రస్వామి వారు ఎంత చక్కగా చెప్పారో మనం చూద్దాం :

" రూఢమైన స్వస్వరూపావ ధారణే
చీడ పీడ లలము చిత్తమందు
పరులు కొన్న ఎండమావులు చల్లార్చు
కాళికాంబ ! హంస ! కాళికాంబ ! "

' ధారణ ' అంటే గ్రహించడం. ఏకం కావడం ; ' అవధారణ ' అంటే విశేషంగా దానిని గ్రహించడం. " స్వస్వరూపావధారణే ! " అంటే మన స్వంత స్వరూపాన్ని విశేషంగా చూడడమే ! మనం దానితో ఏకం కావడమే ! " చీడ పీడ లలము చిత్త మందు " మన మనస్సులో, మన చిత్తంలో ఎన్నో చీడలు, ఎన్నో పీడలు! ఈ చీడలు, ఈ పీడలు అలుముకున్న మన మనస్సును, అందులో వున్న ఆ ఎండమావులను చల్లార్చే విధానం రూఢమైన స్వస్వరూపావధారణే ! ఇంకేదీ మనల్ని చల్లార్చదు. ఆత్మ యొక్క తాపాన్ని చల్లార్చేది ఆత్మ ఒక్కటే ! ఆత్మ జ్ఞానం ఒక్కటే ! ఆత్మానుభవమొక్కటే!

ఎంతమంది పిల్లలను కన్నా, ఎంతమంది భార్యలను తెచ్చుకున్నా, ఎంత సంపదలతో తూగుతున్నా, ఆత్మలో ఎండమావులు ఎప్పుడూ విరాజిల్లుతూనే వుంటాయి. ఆ ఎండమావులను చల్లార్చే ఆ విషయం కేవలం రూఢమైన స్వస్వరూపావధారణ తనను తాను తెలుసుకోవడమే! " మనం శరీరం కాదు ఆత్మ " అని తెలుసుకోవడమే ! ఎంత చక్కగా చెప్పారో వీరబ్రహ్మేంద్రస్వాముల వారు ! ఏ విషయాన్నీ ఆయన మరుగు పరచలేదు. అన్నిటినీ తేటతెల్ల పరచారు. ఆయన తిన్నగా, సూటిగా మాట్లాడుతారు. వంకర టింకర్లు లేవు ! ప్రతి ఆత్మలోనూ ఎండమావులుంటాయి. ఎన్నో చీడలు, పీడలు ! ఆత్మజ్ఞానం ఒక్కటే

ఎంత చక్కగా చెప్పారో శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి ! "ధ్యానమందు నాత్మనందగలరు ". ఒకటి ప్రక్కన ఎన్ని సున్నాలున్నా, ఆ సున్నాల ముందు ఒకటి లేకపోతే ఏమైనా అర్థం వుందా? పర్థం వుందా? వాల్యూ వుందా బ్రతుకుకు? నువ్వు సంగీత కళాకారుడవైనా సితార్ వాద్యగాడివైనా, మరి M.L.A. అయినా, ప్రైమ్ మినిస్టర్‌వైనా దాని ముందు ఈ ఒకటి అనే ధ్యానం లేకపోతే, ఆత్మజ్ఞానం లేకపోతే ఎందుకూ పనికిరాదు నీ సితార్ వాద్యం, నీ M.L.A. గిరి, నీ చీఫ్ మినిస్టర్ గిరి ! మై డియర్ ఫ్రెండ్స్ ! ఎంతటి పొజిషన్ వున్నా లాభం లేదు !

ఎవరైతే ధ్యానంలోకి వస్తారో వారు పరిపక్వబుద్ధి వున్నవారు ! "ధ్యానంలోకి రానివారు బుద్ధి లేనివారు" అని వీరబ్రహ్మేంద్ర స్వాములవారు వక్కాణించి చెప్పారన్నమాట ! ప్రతి మాస్టరూ ఇదే చెపుతాడు ! ధ్యానం అంటే మన లోపలికి మనం వెళ్ళడం ! జీసస్ క్రైస్ట్ ఏమన్నాడంటే "Seek ye the Kingdom of God ; the Kingdom of God is within. దేవుని రాజ్యం లోపల వున్నది ". లోపల వున్న దేవుని రాజ్యంలోకి ప్రవేశించటమే ధ్యానం కదా ! " శాశ్వతానందసుఖమబ్బు " అని చెప్పారు వీరబ్రహ్మేంద్ర స్వామి ! టెంపరరీ సుఖం కాదు, పర్మనెంటు సుఖం అన్నమాట ! శాశ్వతమైన ఆనందం ! డబ్బు, పదవి, పేరు, ప్రఖ్యాతి... "నేను సంగీతం చాలా బాగా వాయిస్తాను... " ఈ విధంగా చాలామంది అనుకుంటారు నిజమే ! సంగీతం చాలా బాగా వాయిస్తే మంచి ఆనందం, సుఖం వస్తాయి ! కానీ శాశ్వతానందం కావాలంటే కేవలం ధ్యానమే శరణ్యం, మై డియర్ ఫ్రెండ్స్

' భక్తి ' అంటే ? దేనిని ' భక్తి ' అంటారు ? రాముడిని కొలిస్తే భక్తియా ? కృష్ణుడిని కొలిస్తే భక్తియా ? జీసస్ క్రైస్ట్‌ను కొలిస్తే భక్తియా ? అల్లాను కొలిస్తే భక్తియా ? "స్వస్వరూపానుసంధానమే భక్తి" అంటున్నారు శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి ! మనకు వేదాలలో కూడా, ఉపనిషత్తులలో

కూడా చెప్పబడింది కేవలం స్వస్వరూపానుసంధానం గురించే !.. "స్వస్వరూపానుసంధానం భక్తిరిత్యభిధీయతే ".. దీనినే వీరబ్రహ్మేంద్రస్వామి వారు ఎంత చక్కగా చెప్పారో మనం చూద్దాం :

" రూఢమైన స్వస్వరూపావ ధారణే
చీడ పీడ లలము చిత్తమందు
మరులు కొన్న ఎండమావులు చల్లార్చు
కాళికాంబ ! హంస ! కాళికాంబ ! "

' ధారణ ' అంటే గ్రహించడం. ఏకం కావడం ; ' అవధారణ ' అంటే విశేషంగా దానిని గ్రహించడం. " స్వస్వరూపావధారణే ! " అంటే మన స్వంత స్వరూపాన్ని విశేషంగా చూడడమే ! మనం దానితో ఏకం కావడమే ! " చీడ పీడ లలము చిత్త మందు " మన మనస్సులో, మన చిత్తంలో ఎన్నో చీడలు. ఎన్నో పీడలు! ఈ చీడలు, ఈ పీడలు అలుముకున్న మన మనస్సును, అందులో వున్న ఆ ఎండమావులను చల్లార్చే విధానం రూఢమైన స్వస్వరూపావధారణే ! ఇంకేదీ మనల్ని చల్లార్చదు. ఆత్మ యొక్క తాపాన్ని చల్లార్చేది ఆత్మ ఒక్కటే ! ఆత్మ జ్ఞానం ఒక్కటే ! ఆత్మానుభవమొక్కటే!

ఎంతమంది పిల్లలను కన్నా, ఎంతమంది భార్యలను తెచ్చుకున్నా, ఎంత సంపదలతో తూగుతున్నా, ఆత్మలో ఎండమావులు ఎప్పుడూ విరాజిల్లుతూనే వుంటాయి. ఆ ఎండమావులను చల్లార్చే ఆ విషయం కేవలం రూఢమైన స్వస్వరూపావధారణ తనను తాను తెలుసుకోవడమే! " మనం శరీరం కాదు ఆత్మ " అని తెలుసుకోవడమే ! ఎంత చక్కగా చెప్పారో వీరబ్రహ్మేంద్రస్వాముల వారు ! ఏ విషయాన్నీ ఆయన మరుగు పరచలేదు. అన్నిటినీ తేటతెల్ల పరచారు. ఆయన తిన్నగా, సూటిగా మాట్లాడుతారు. వంకర టింకర్లు లేవు ! ప్రతి ఆత్మలోనూ ఎండమావులుంటాయి. ఎన్నో చీడలు, పీడలు ! ఆత్మజ్ఞానం ఒక్కటే

వాటన్నిటినీ సరిచేసేది ! ఆ ఆత్మజ్ఞానం కేవలం ధ్యానంలోనే సంభవం కదా !

" పుస్తకములు చదువ పూర్ణత్వ మబ్బదు
హృదయసంపుటముల చదువవలయు
పారిశుద్ధ్యమొకటె పరమాత్మ చేర్చును
కాళికాంబ ! హంస ! కాళికాంబ ! "

పుస్తకాలు తప్పకుండా చదవాలి. కానీ చదివితేనే పూర్ణత్వం వస్తుందనుకుంటే పొరపాటు ! పప్పులో కాలేసినట్లు ! పుస్తక జ్ఞానం ద్వారా అర్ధపూర్ణత్వం వస్తుంది. స్వాధ్యాయం చేస్తే పరిపూర్ణత రాదు ! "హృదయ సంపుటములు చదువవలయు " అంటే ధ్యానంలో కూర్చుని ఆత్మపదార్థంలో చేరవలె ! అక్కడ పూర్ణత్వం వస్తుంది ! ధ్యానం ద్వారానే పూర్ణత్వం ! స్వాధ్యాయం ద్వారా అర్ధపూర్ణత్వం ; మరి ధ్యానం ద్వారా నిరంతర సజ్జన సాంగత్యం ద్వారా పరిపూర్ణత్వం వస్తుంది !

నిరంతర ధ్యాన, స్వాధ్యాయ, సజ్జన సాంగత్యాదుల ద్వారానే పరిపూర్ణత్వం వస్తుంది.. "కేవలం పుస్తకాలు చదివితే పూర్ణత్వం అబ్బదు".. అంటున్నారు శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాముల వారు.. " పారిశుధ్యం ఒక్కటే పరమాత్మను చేర్చును " ఈ ఆత్మపదార్థం అన్నది ఎన్నోజన్మల నుంచి సంచితంగా చెడు కర్మలు, మంచి కర్మలు అన్న వాటిని కూడగట్టుకుని వుంటుంది. "చెడు కర్మలు" అనే అపరిశుద్ధం ! ఆత్మ అనబడే నిప్ప మీద నివురుగా చేరి వున్నది గదా ! ఆ నివురు తోసివేయబడవలె ! నిప్ప నిప్పగా విరాజిల్లవలె ! దాని పేరే పారిశుధ్యం ! " నేను శరీరం ", " నేను M.L.A." " నేను రాజుని ", " నేను జమీందారును " అనుకుంటే అపరిశుద్ధం. " నేను ఆడ ", " నేను మగ " అనుకుంటే అపరిశుద్ధం ! "నేను బలవంతుడిని ", " నేను బలహీనుడ్ని " అనుకుంటే అపరిశుద్ధం ! అపరిశుద్ధాలన్నీ పారిపోవలె మన ఆత్మలో నుంచి అప్పుడే

పరిశుద్ధులమవుతాం ! జీసస్ క్రైస్ట్‌లా పరిశుద్ధం ! వీరబ్రహ్మేంద్రస్వామిలా పరిశుద్ధం ! గౌతమ బుద్ధుడిలా పరిశుద్ధం ! " అప్పుడే పరమాత్మ స్థితికి చేర్చబడతాం మనం ! " అంటున్నారు వీరబ్రహ్మేంద్రస్వామి.

...... " హృదయ సంపుటముల చదువవలె ! " హృదయ సంపుటాలను చదవాలంటే దాని పేరే ధ్యానం ! ధ్యానం యొక్క నిర్వచనం హృదయ సంపుటాలను చదవడం ! హృదయాన్ని తెరవడం ! మస్తిష్కం మూయబడితే, మనస్సు మూయబడితే హృదయం తెరవబడుతుంది ! హృదయమంటే ' ఆత్మ ' ! ఆత్మనే హృదయమంటాం ! 'హృదయం '. అంటే ఆధ్యాత్మిక పరిభాషలో ' ఆత్మ ' అని అర్థం. " ఆత్మ యొక్క సంపుటములు తెరువవలె ".. మనస్సు చిత్తవృత్తి నిరోధం జరిగినప్పుడే హృదయం యొక్క అంటే ఆత్మ యొక్క . సంపుటాలు తెరవబడుతాయి మై డియర్ ఫ్రెండ్స్ !

మనిషి చనిపోయిన తరువాత ఎన్నో లోకాలకు వెళ్తాడు ! పుణ్యం చేస్తే పుణ్య లోకాలకు ! పాపం చేస్తే నరక లోకాలకు, పాపలోకాలకు వెళ్తాడు ! పాపలోకాలకు పోయినా పుణ్యలోకాలకు, పోయినా తిరిగిరావలసిందే ! " క్షీణే పుణ్యే మర్త్య లోకం విశ్రాంతి " అన్నాడు కదా ! భగవద్గీతలో శ్రీకృష్ణుడు ! కనుక ఎంత పుణ్యం చేసినా తిరిగి ఈ లోకానికే వస్తున్నాం. " ఈ లోకానికి వచ్చిపోయే ఈ యొక్క రాకలు మానుకోవలె " అంటున్నారు వీరబ్రహ్మేంద్ర స్వామి.

" పుణ్యలోకములకు బోయిన పోకగా
పోవువారు వచ్చి పోవుచుండ్రు
వచ్చిపోవుదారి వదిలించుకోవలె
కాళికాంబ ! హంస ! కాళికాంబ !"

ఎన్నిసార్లు మనం రావాలి ? ! ఎన్ని సార్లు మనం పోవాలి ? ! ఇదే పనా మనకు ? ఐదవ క్లాసు ఫెయిలైతే మళ్ళీ ఐదవ క్లాసే ! ఫెయిలై, ఫెయిలై, మళ్ళీ ఫెయిలై, ఎన్నిసార్లు వందలసార్లు ఫెయిలవుతామా ? ! లేక ఐదవ క్లాసు నుంచి ఆరవ క్లాసుకు , ఆరవ క్లాసు నుంచి ఏడవ క్లాసుకు మరి ముందుకు ముందుకు పోతామా మై డియర్ ఫ్రెండ్స్ ? ఈ భూలోకం ఒక పాఠశాల మటుకే ! అనంత విశ్వాలలో అనంత కాలేజీలు వున్నాయి ! యూనివర్సిటీలు వున్నాయి ! అన్ని రోజులూ స్కూల్‌లోనే వుంటామా ? స్కూలు వదిలి పెట్టేసి కాలేజికి, కాలేజి వదిలిపెట్టేసి మరి యూనివర్సిటీ కి ఆ యొక్క స్థాయికి ఎదగవలె కదా !

ఈ స్కూలుకు వచ్చేపోయే దారిని వదిలించుకోవలె ! ఎక్కడైతే ఆత్మజ్ఞాన పరిపూర్ణముంటుందో అక్కడ ఈ యొక్క వచ్చిపోయే దారిని వదిలించుకుంటాం ! కనుక ధ్యానం చేయవలె ! మంచిని చేస్తాం " శుభాశుభపరిత్యాగీ " అన్నాడు గీతకారుడు ! " పుణ్యా పుణ్య వివర్జిత పంథా " అన్నాడు ఆది శంకరాచార్యులవారు.

వీరబ్రహ్మేంద్ర స్వామి ఆధ్యాత్మిక శాస్త్రజ్ఞుడు ! వీరబ్రహ్మేంద్ర స్వామి యోగీశ్వరుడు ! వీరబ్రహ్మేంద్ర స్వామి సంఘ సంస్కర్త ! ఓ ఆధ్యాత్మిక శాస్త్రవేత్త ఓ అసలైన సిసలైన సంఘ సంస్కర్త కాగలడు ! సంఘానికి దారి చూపగలడు ! సంఘానికి వెలుగు దివ్వె కాగలడు ! మై డియర్ ఫ్రెండ్స్ ! ఆధ్యాత్మిక శాస్త్రం లేక సుఖమైన ప్రాపంచిక జీవితం లేనే లేదు గదా ! సుఖమయ, శాశ్వత, ఆనందమయ ప్రాపంచిక జీవితం కావాలంటే ఆధ్యాత్మిక జీవితం తప్పనిసరి అని ' కబీరు ' కానీ , ' నానక్ ' కానీ, ' జీసస్ క్రైస్ట్ ' కానీ, ' లావో ట్జు ' కానీ , ' చువాంగ్ ట్జు ' ' కానీ , ' అనీబిసెంటు ' కానీ ప్రతి యొక్క మాస్టరు ఇదే చెపుతారు.

వీరబ్రహ్మేంద్ర స్వామి సగుణ పూజను నిరాకరించాడు ! సగుణమైన కర్మకాండను తిరస్కరించాడు ! నిర్గుణాన్ని ప్రతిపాదించాడు ! రూప రహితమైన దానికి ఏ రూపము , ఏ నామమూ పనికి రాదని చెప్పాడు!

ఆ యొక్క నామ స్మరణా, రూప ధారణా, అన్న కర్మకాండనంతా కూడానూ మూర్ఖమైన పనులు, " కలుషమతులు చేసే పనులు ". " కర్మ మార్గాన్ని ధ్వంసం చేసే పని " అని చెప్పాడు కదా ! వీరబ్రహ్మేంద్రస్వామి. మరి పిరమిడ్ స్పిరిచ్యువల్ మాస్టర్స్ అందరి యొక్క ప్రబోధం అదే. గౌతమ బుద్ధుని యొక్క ప్రబోధం అదే. మహమ్మద్ ప్రవక్త యొక్క ప్రబోధం అదే !

" రూపరహితునుకును రూపమ్ము గల్పించి
కర్మకాండ పెంచి కలుషమతులు
ధర్మమార్గములను ధ్వంసమ్ము చేసిరి
కాళికాంబ ! హంస ! కాళికాంబ ! "

నిర్గుణమును ప్రతిపాదించవలె ! స్పిరిచ్యువల్ సైన్స్ ఆధ్యాత్మిక శాస్త్రం నిర్గుణం ! మరి ఈ యొక్క మతాలన్నీ సగుణాలు. ఈ వివిధ మతాలు యొక్క సగుణ పూజలు సగుణ కర్మకాండలు ఎంత అల్పమైనవో, కలుషమతులు చేసే విధానం అని శ్రీ స్వామి చెప్పాడు !

వీరబ్రహ్మేంద్ర స్వామి వారి ద్వారా ప్రబోధితమవుతున్న ఆంధ్రరాష్ట్ర తెలుగు జనులారా ! బ్రహ్మేంద్రస్వామి యొక్క ప్రబోధితాలు విందాం ! ఆయన ఇంకా ఏమన్నాడంటే . . .

" తీర్థయాత్రలందు దేవుడొక్కడె గదా
మంచి తీర్థము మన పంచనుండె
దివ్య తీర్థమిదిగో దేహమందున్నది
కాళికాంబ ! హంస ! కాళికాంబ ! "

భద్రాచలం వెళితే రాముడు ఒక దేవుడని, తిరుపతికి వెళితే వేంకటేశ్వరుడు ఒక దేవుడని, కాశి వెళితే విశ్వనాధుడు ఒక దేవుడని, రామచంద్రా ! దేవుళ్ళు పదివేలుంటారా ? తత్వం ఒక్కటే కదా ! దేవుడు

ఒక్కడే గదా ! " ఏ తీర్థయాత్రకు వెళ్ళినా దేవుడొక్కడే గదా ! " అంటున్నాడు వీరబ్రహ్మేంద్ర స్వామి. " దివ్యతీర్థమిదిగో దేహమందున్నది ". ముక్తి మార్గం ఏ తిరుపతిలోనూ లేదు ఏ కాశీలోనూ లేదు , ఏ శ్రీశైలంలోనూ లేదు. ఏ విజయవాడ లోనూ లేదు. ఏ భద్రాచలంలోనూ లేదు. ఏ మక్కాలోనూ లేదు. మదీనాలోనూ లేదు. జెరూసలెంలోనూ లేదు !

దివ్యతీర్థం ఇదే. ఈ దేహం లోనే వున్నది ! ఈ యొక్క తీర్థం త్రాగుదాం. సకల తీర్థయాత్రలలోనూ, సకల తీర్థాలలోనూ వున్నది ఒక్కటే ఒక్క దైవతత్వం, ఆత్మతత్వం ! ఫండమెంటల్ కాన్షియస్‌నెస్ ! అన్నిచోట్లా ఏది వున్నదో మన దగ్గరా అదే వుంది ! మంచి తీర్థం మన పంచన వుంది. మన దేహంలో వుంది. " దేహంలో సర్వం వుండగా " అని వేమన చెప్పాడు కదా ! మన శరీరంలోనే అన్ని తీర్థాలూ వున్నాయి. కనుక మన దేహంలోనే మనం వెతుక్కోవాలి మంచి తీర్థాన్ని, కళ్ళు రెండూ మూసుకొనవలె ! శ్వాసానుసంధానం చేయవలె ! ఏ నామం లేక, ఏ రూపం లేకుండా ! మై డియర్ ఫ్రెండ్స్ ! ఇంకా అర్థం కాలేదా వీరబ్రహ్మేంద్రస్వామి ఏం చెప్పారో !

" ఉత్తమోత్తమమ్ము ఉచ్ఛ్వాస నిశ్వాస
పంక్తు లరసి తాను బ్రహ్మ మగుట
మునుగులోన శివుడు పొనగియున్నాడయా
కాళికాంబ ! హంస ! కాళికాంబ ! "

మై డియర్ ఫ్రెండ్స్ ! ఇంకా అర్థం కాలేదా వీరబ్రహ్మేంద్ర స్వామి ఏం చెప్పారో ? ! మన దేహంలో వున్న ఆ దివ్య తేజం ఏమిటో ? అదే శ్వాస ! - అదే మన ఉచ్ఛ్వాస, నిశ్వాస ! ఆ తీర్థాన్ని గ్రోలాలి ! ఆ తీర్థాన్ని సేవించాలి ! అక్కడ మనం చేరాలి ! మనం తరించే మార్గం అక్కడే వుంది !

" ఉత్తమోత్తమమ్ములు ఉచ్ఛ్వాస నిశ్వాసలు " ఉచ్ఛ్వాస నిశ్వాసాలు - మన శరీరంలోనే వున్నాయి ; అదే మంచి తీర్థం, ఆ తీర్థం సేవించుదాం ! కళ్ళు రెండూ మూసుకుందాం ! శ్వాస మీద ధ్యాస ఉంచుదాం ! దీనినే గౌతమ బుద్ధుడు ' ఆనాపానసతి ' అన్నాడు. వీరబ్రహ్మేంద్రస్వామి " ఉచ్ఛ్వాస నిశ్వాస పంక్తులరసి తాను బ్రహ్మమగుట " అన్నాడు.

ఎప్పుడైతే మనం ' శ్వాస మీద ధ్యాస ' ఉంచుతామో వెంటనే చిత్తవృత్తుల నిరోధం చెంది మనస్సు శూన్యం అయి, మహాపరిశూన్యం చెంది మనం ఆత్మ పదార్థమనీ ఆ తరువాత అంతటా వ్యాపించి వున్న సర్వవ్యాప్తమైన ఆత్మ పదార్థం మనమే అనీ తెలుసుకుంటాం ! అదే ' అహం బ్రహ్మాస్మి ' !

' శివుడు ' ఈ యొక్క శ్వాస అనే ముసుగులోనే వున్నాడు. ఆ యొక్క శ్వాసతో కూడి వుంటే, ముసుగు తీసి వేయబడితే ' జీవుడే శివుడు ' అని మనం తెలుసుకుంటాం. 'అహం బ్రహ్మాస్మి ' ; ' శివోహం ' అని మనం తెలుసుకుంటాం. ' శివుడు ' అంటే ' మూడో కన్ను ' ! ' మూడో కన్ను ' అన్నది శ్వాస అనే ముసుగు వుంది !

" ఉత్తమోత్తమమ్ములు " ; ఉత్తమమే గాదు శ్వాస, ఉత్తమములలో ఉత్తమము ! ఆ ముసుగు తీయవలె ! ఆ బురఖా తీయవలె ! ' తెర తీయగ రాదా ! ' అంటే ఎవరో వచ్చి తీయరు ! మన తెర ను, మన బురఖా ను, మన ముసుగును మనమే తీసివేయవలె ! ప్రొద్దున గానీ, మధ్యాహ్నం గానీ, సాయంత్రం గానీ, రాత్రి గానీ మన ఇంట్లో మనం కూర్చుని ! ఏ శ్రీశైలమో పోనక్కరలేదు, ఏ తిరుపతీ పోనక్కరలేదు ! ఏ మక్కా మసీదు గానీ, ఏ కాశీ గానీ, ఏ జెరూసలెం గానీ పోనక్కరలేదు !

మన రెండు కళ్ళూ మూసుకుని , చేతులు రెండూ కట్టేసుకుని ఉచ్ఛ్వాస నిశ్వాసలు ! " ఉత్తమోత్తమములైన ఉచ్ఛ్వాస నిశ్వాసలు " - ఇదే కదా " పిరమిడ్ స్పిరిచ్యువల్ సొసైటీస్ " వారి మూల సిద్ధాంతం

చూశారా ! ఎక్కడైనా సత్యమొక్కటే ! " ఏకం సత్ ! " దీనినే అన్నమాచార్యుల వారు " ఊపిరిలో దేవుడున్నాడు యోగీంద్రులకు " అన్నాడు ; " కాయపుటూపిరిలో గని వున్నది " అన్నాడు కదా ! కనుకనే '' ఉత్తమోత్తమములైన ఉచ్ఛ్వాస నిశ్వాస పంక్తులరసి మనం బ్రహ్మమవుతాం !" అని వీరబ్రహ్మేంద్రస్వామి మనకు మరి అరటిపండు తొక్కవలిచి చెప్పినట్లు చెప్పారు.

" కాయమనెడి విల్లు కదలకుండగ బట్టి
బుద్ధియనెడి నారి పారలకుండ
మనసనేటి యంబు మరి గురి చేయరా
కాళికాంబ ! హంస ! కాళికాంబ !"

" ధ్యానం ఎలా చెయ్యాలి ? " ఏ విధంగా కూర్చోవాలి ?", " బుద్ధినీ , మనస్సునూ ఏం చెయ్యాలి ? " అన్నీ చక్కగా తెలిపాడు మనకు వీరబ్రహ్మేంద్రస్వామి !

" కాయమనెడి విల్లు " , ఈ శరీరమనేదాన్ని ఒక విల్లుగా ఆయన పోల్చాడు ! శరీరాన్ని కదలకుండా పట్టి , శరీరాన్ని కదల్చకుండా కూర్చోమన్నాడు. దీనినే " ఆసన సిద్ధి " అన్నాం. ఎంతగా వీలైతే అంతగా శరీరాన్ని కదల్చకూడదు. ప్రారంభంలో శరీర నిలకడ రాదు. కానీ సాధన చేయగా చేయగా వేము తియ్యగా వున్నట్లు, రాగం సంతోషంగా పలికినట్లు మరి కాయాన్ని కదలకుండా నిలబెట్టగలుగుతాం . " కాయమనెడి విల్లు కదలకుండగ పెట్టి , బుద్ధియనెడి నారి పారలకుండ " , ఆ యొక్క బాణానికి విల్లుకి ఒక త్రాడు వుంటుంది. ఆ త్రాడును బుద్ధిగా పోల్చాడు వీరబ్రహ్మేంద్ర స్వామి.

ఆ యొక్క అంబును , ఆ యొక్క శరాన్ని ఆ యొక్క నారి మీద , ఆ వింటి యొక్క నారి మీద సరిగ్గా నిలపాలి కదా ! అది కదలకుండా

వుండాలి కదా ! మనం ఎందుకు కూర్చుంటున్నాం ధ్యానంలో ? ' ఆత్మ పదార్థం ' ను తెలుసుకోడం కోసమే కదా ? మన అసలు లక్ష్యం ఏమిటి ? కనుక మనం ఏం చేస్తున్నామో అది తెలుసుకొని దానిమీద నిష్ఠతో దానిపట్ల నిమగ్నం కావలె ! "బుద్ధి పొరలకుండా మనస్సు అనే అంబు మరి గురి చేయరా " అంటున్నారు. మనస్సును ఏకం చేయవలె ! మనస్సును గురి చేయవలె ! శ్వాస మీద ధ్యాస వుంచవలె ! ఈరోజు శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి వారి యొక్క దివ్య ప్రబోధాలను మనం శ్రవణం చేస్తున్నాం ఆత్మానందంగా ! బుద్ధి ప్రచోధితం కాగా ! మనస్సు శమం చెందగా ! దేహం స్వస్థత చెందగా !

వీరబ్రహ్మేంద్ర స్వామి వారు ఈ యొక్క " కాళికాంబ సప్తశతి " లో ప్రతి పద్యం యొక్క చివర భాగంలో "కాళికాంబ ! హంస కాళికాంబ !" అని మనకు ఒక చక్కటి పదజాలం ఇచ్చారు. " ఈ పదజాలం కాకతాళీయం కాదు " అని మనకు తెలుపుతున్నారు శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి . " ఏదో ఆషామాషీగా ఈ ' కాళికాంబ ! హంస కాళికాంబ ' అని నేను చెప్పటం లేదు నాయనా ! దానికి పరమ అర్థమున్నది. దానిని గ్రహించుడీ ! " అంటున్నారు వీరబ్రహ్మేంద్ర స్వామి.

" కాళికాంబ యనుట లీలావినోదంబు
కాదు కాదు హంస కాళికాంబ
హంస కాళికాంబ ఆత్మ కాళిక సుమా !
కాళికాంబ ! హంస ! కాళికాంబ ! "

' హంస ' అంటే ' శ్వాస ' అని అందరికీ తెలుసు ! ఇక్కడ ' కాళికాంబ ' అంటే అదేదో ' కాళి ' కాదు ! ఏదో నాలుగు చేతులు, ఆరు చేతులు, ఎనిమిది చేతులు, పుర్రెలతో వున్న ఆ ' కాళికాంబ ' అనుకుంటున్నారేమో ! ఆ 'స్వరూపం ' అనుకుంటున్నారేమో ! ' ఆత్మ'

అంటే ' కాళిక ' నాయనా ! ' అంబ ' ' శక్తి ' . ' కాళికాంబ ' అంటే ' ఆత్మ యొక్క ' శక్తి ! ' హంస కాళికాంబ ' అంటే ఆత్మ యొక్క శక్తియే !

శ్వాస అంటే ఆత్మ యొక్క శక్తి ! మై డియర్ ఫ్రెండ్స్ ! ఎంత చక్కగా మనకు తెలియ పరిచారో వీరబ్రహ్మేంద్రస్వామి మొత్తం ఆధ్యాత్మిక సారాన్ని , రసాన్ని ! సృష్టి అంతా వ్యాపించి వున్నది మూల ఆత్మ చైతన్య పదార్థం. ఆ ప్రచండ శక్తి యొక్క ఎంబాసిడరు, దాని యొక్క ప్రతీక, దాని యొక్క ప్రతిబింబమే మన శ్వాస ! మన శరీరంలోని శ్వాస ! ' తీగ ' లాగితే ' డొంక ' అంతా కదిలినట్టు - ' తీగ ' అంటే ' శ్వాస ' ; ' డొంక ' అనేది ' ఆత్మశక్తి ' - "శ్వాస మీద ధ్యాస వుంచితే ప్రచండమైన ఆత్మశక్తి అంతా మనలోపలికి వస్తుంది గదా ! " అని ధ్యాన శాస్త్ర రహస్యాన్ని స్వాములవారు వెల్లడించారు.

' హంస ' అంటే ' శ్వాస ' ! హంస గమనం చేయాలి ! అంటే శ్వాస మీద ధ్యాస వుంచవలె ! అప్పుడే మనం ఆత్మ యొక్క ప్రచండ శక్తి అవుతాం ! అప్పుడు కాళికాంబ ప్రత్యక్షమవుతుంది ! అంటే మనకు దొరుకుతుంది ! ప్రత్యక్షమవుతుంది ! జీవితంలో మనం పంటలు పండించుకుంటాం ! మన జీవితం మూడు పువ్వులూ ఆరు కాయలుగా, నిత్యకళ్యాణం పచ్చతోరణంగా ఉంటుంది ! ఆత్మశక్తి, ఆత్మ యొక్క ప్రచండమైన శక్తి మన జీవితంలో ధారాపాతంగా వర్షించవలె అనుక్షణం !

మనం మన శ్వాసను గమనించకుండా వున్నాం ! మన జీవితం ఒక పక్క మన శ్వాస వేరొక పక్క వున్నాయి ! పాటలు పాడుకుంటున్నాం ; సంగీతం నేర్చుకుంటున్నాం ; పుస్తకాలు చదువుకుంటున్నాం ; సినిమాలు చూస్తున్నాం ; క్రికెట్టు ఆడుకుంటున్నాం ; ఆటలు ఆడుకుంటున్నాం ; తింటున్నాం ; పడుకుంటున్నాం....... కానీ మన శ్వాసను మనం మరచిపోయాం !

ఆత్మ యొక్క ప్రచండశక్తిని మర్చిపోయాం ! శ్వాస మీద ధ్యాస వుంచినప్పుడు ఏమవుతుంది ? శ్వాస మీద ధ్యాస వుంచి మనస్సును ఏకాగ్రం చేసినప్పుడు ఏమవుతుంది ? ' శ్వాస ' మీద ధ్యాస వుంచినప్పుడు మనకు జరిగే లాభమేమిటి ?..

" దృష్టి నిలిపినేని దేవుడు దిగివచ్చు
దృష్టి నిలుపడేని నష్టపడును
దృష్టిలోన సర్వసృష్టి ప్రత్యక్షమౌను
కాళికాంబ ! హంస ! కాళికాంబ !

రావణాసురుడు దృష్టి నిలిపాడు ! హిరణ్యకశిపుడు దృష్టి నిలిపాడు ! మరి దేవుడు దిగి రాలేదా ? గౌతమ బుద్ధుడు దృష్టి నిలిపాడు ! శ్రీకృష్ణుడు దృష్టి నిలిపాడు ! రమణ మహర్షి దృష్టి నిలిపాడు ! జీసస్ క్రైస్ట్ దృష్టి నిలిపాడు ! వీరబ్రహ్మేంద్రస్వామి దృష్టి నిలిపాడు ! ఎవరు దృష్టి నిలిపినా దేవుడు దిగివస్తాడు.

తబలా ఎవరు నేర్చుకున్నా తబలా వారి వశమవుతుంది ! సితార్ ఎవరు నేర్చుకున్నా సితార్ వారి వశమవుతుంది ! " ఎవరు నేర్చుకుంటారా తబలా ?" అని తబలా ఎదురు చూస్తూ వుంటుంది ! "ఎవరు తపస్సు చేస్తూంటారా ? ఎవరు ధ్యానం చేస్తూంటారా ? వారి ముందు నేను ప్రత్యక్షం కావాలి " అని ఆ పరమశివుడు చూస్తూంటాడు కదా ! "నువ్వు మంచి వాడివా ? చెడ్డవాడివా ? " అన్న ప్రస్తావనే లేదు ! సాధన చేయవలె, సిద్ధి పొందవలె ! సాధన చేసిన ఫలం ప్రత్యక్ష మౌను కదా ! సిద్ధి అంటే దేవుడు - దేవుడు అంటే సిద్ధి ! పర్‌ఫెక్షన్ ! ప్రాక్టీస్ మేక్స్ మాన్ పర్‌ఫెక్ట్ ! ఎప్పుడైతే నువ్వు సాధన చేస్తావో పర్‌ఫెక్షన్ ప్రత్యక్షం అవుతుంది గదా!

" దృష్టి నిలిపితే " అంటే ధ్యానం చేస్తే ! అంటే మనస్సును ఏకాగ్రత చేస్తే ! అంటే శ్వాస మీద ధ్యాస ద్వారా మై డియర్ ఫ్రెండ్స్ ! అప్పుడు ఆస్ట్రల్ మాస్టర్స్ అందరూ వస్తారు. వాళ్ళంతా వెయిట్ చేస్తున్నారు. ' క్యూ ' లో మన ముందర , మన దివ్యదృష్టి ముందర " ఎప్పుడు కనబడదామా ! " అని. మనం కూర్చుంటే చాలు, మనస్సును ఏకం చేస్తే చాలు, వాళ్ళందరూ పరుగు పరుగునా వస్తారు !

ఎవరైతే ధ్యానం చేయరో, అంటే దృష్టి నిలుపరో వారు రకరకాలుగా నష్టపోతారు. " దృష్టి నిలుపడేని నష్టపడును " ధ్యానం చేయకపోతే ఎంత నష్టమో ! శరీరంలో అరిష్టాలు, దౌర్భాగ్యాలు, రోగాలు, వ్యాధులు ! మనస్సులో విపరీతమైన అలజడి, అశాంతి, దిగులు, నిరుత్సాహం, విసుగు, కోపం ! మరి బుద్ధికి ఏదీ అందదు. ఏది సత్యమో, ఏది అసత్యమో తెలియదు ! ఆత్మ యొక్క అనుభవం మొత్తంగా మృగ్యం ! ఇవన్నీ ఎన్ని నష్టాలో !

దృష్టి నిలిపితే, మనస్సు ఏకాగ్రత చేస్తే శ్వాస మీద ధ్యాస పెడితే ఎన్ని లాభాలో, అన్ని నష్టాలు ధ్యానం చేయక పోతే ! " దృష్టి లోన సర్వ సృష్టి, సకల సృష్టి, చరాచర సృష్టి, ప్రాణికోటి, సర్వం - అంతా కూడానూ బలోపేతం అవుతుంది ! బలవంతమవుతుంది ! పుష్టిగా వుంటుంది ! కనుక ప్రతి ఒక్కళ్ళూ ధ్యానం చేయవలె !

మానవులు తప్ప , ఇతర ప్రాణికోటి అంతా ధ్యానం లోనే వుంది ! మానవుడు ఒక్కడే ధ్యానంలో లేడు ! ఈ మానవుడు తన తప్పిదం తెలుసుకొనవలె ! మరి తప్పిదం సవరించుకొనవలె ! తప్పు ఒక్కటే ! ధ్యానం చేయకుండా వుండడం మై డియర్ ఫ్రెండ్స్ ! వీరబ్రహ్మేంద్రస్వామి వారి యొక్క ఏకైక సందేశం " ధ్యానం చేయవోయి ! మనస్సు నిలుపవోయి ! దృష్టిని ఏకం చేయవోయి " అని.

శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి అందరికీ తెలిసిన కుండలినీ శక్తి గురించి ప్రస్తావిస్తున్నారు. కుండలినీ , శక్తి వుంటుందనీ , ఒక పాము వుంటుందనీ, ఆ పాము లేస్తుందనీ .. ఈ విధంగా యోగ పరిభాషలో మనం వింటూనే వున్నాం ! వాడుతూ వున్నాం ! పడగ విప్పని పాము అంటే అవ్యక్తమైన శక్తి !

" కండ కుండలించి కుండలి నాడించి
జమిలిమోత నాగసరము నూద
నాగుబాము లేచి నాట్యమ్ము చేయును
కాళికాంబ ! హంస ! కాళికాంబ ! "

" కండ " అంటే స్థూలమయశరీరం ! అన్నమయకోశం ! ఈ భౌతిక కాయాన్ని "కుండలించి " అంటే దానిని చక్కగా నిగ్రహంలో పెట్టి ఆసనంలో పెట్టి "కుండలి ఆడించి " అంటే మన శక్తిని వెలికి తీసి, దాన్ని ప్రచోదితం చేసి ! " జమిలిమోత " అంటే మన చుట్టూ వున్న ఆస్ట్రల్ మాస్టర్స్, గురుపరంపర ! వాళ్ళంతా కూడానూ - "నాదస్వరము నూద" - వాళ్ళు మనం ధ్యానం చేస్తూంటే, మనకు కావలసిన శక్తి ప్రసాదించడానికి చుట్టూ చేరి వుంటారు. నాగస్వరము నూదుతారు ! అప్పుడు మన నాగుపాము లేచి నాట్యం చేస్తుంది ! కుండలిని ప్రజ్వలితమౌతుంది.

" పాము పెట్టె నున్న పరిమళంబె లేదు
తెరచిచూడ పెట్టె పరిమళించు
పరిమళించుటనగా పడగెత్తుటే గదా !
కాళికాంబ ! హంస ! కాళికాంబ ! "

పెట్టె నున్న పాము " - " పెట్టెలోనె వున్న " అంటే మన శక్తి వ్యక్తం కాకుండా వుంటే, అవ్యక్త స్థితిలోనే వుంటే , పరిమళంటే లేదు!... ఆ శక్తికి దానికి అర్థమే లేదంటున్నాడు, వీరబ్రహ్మేంద్రస్వామి.

" పాము పెట్టె నున్న పరిమళంబే లేదు ! తెరిచి చూడ పెట్టె పరిమళించు ".

' పెట్టె ' అంటే ' శరీరం ' ' పాము ' అంటే ' శక్తి ' , ఎప్పుడైతే పాము బయటికి వస్తుందో అప్పుడు పెట్టె పరిమళిస్తుంది. శరీరం శుభ్రమవుతుంది ! పరిమళిస్తుంది ! శోభాయమానంగా అవుతుంది ! అప్పుడు శరీరంలో ఎంత బాగా వుంటుందో ! ఆత్మ శక్తి విజృంభింప చేస్తే మై డియర్ ఫ్రెండ్స్ పెట్టె పరిమళిస్తుంది !

" పాము పెట్టెనున్న పరిమళంబు లేదు ". "ఎప్పటిదాకా ఆత్మశక్తి ప్రజ్వలితం కాదో అంతవరకూ శరీరంలో పరిమళమే లేదు ; శరీరం యొక్క జీవితంలో ప్రాపంచిక జీవితంలో సువాసనే లేదు ; సుగంధమే లేదు ; ఏ మాత్రం రసం లేదు. అంతా విరసమే " అంటున్నాడు వీరబ్రహ్మేంద్ర స్వాముల వారు.

" పాము పెట్టెనున్న పరిమళంబు లేదు ". తెరచి చూడ పెట్టె పరిమళించు. పరిమళించడమంటే పడగెత్తుటే కదా ! పాము పడగెత్తవలె ! పడగ ఎత్తని పాము పామా ? ! ఆత్మ పదార్థం తెలియని జీవితం జీవితమా ? ! ఆత్మపదార్థం లేని శరీరం శవమే గదా ! ఆత్మపదార్థం నాట్యం చేయవలె ! ఈ యొక్క పాము , నాగుపాము, కుండలినీ శక్తి ప్రచోదిత మైనప్పుడు ; ప్రజ్వలమైనప్పుడు, ప్రచండమైనప్పుడు, ఏమవుతుంది ? !

" ఆరు కమలములకు నావలి బయులులో
బ్రహ్మరంధ్ర మనెడి బాట కలదు
బాటవెంట నడువ పరమపదమ్మేగు
కాళికాంబ ! హంస ! కాళికాంబ ! "

" ఆరు కమలములకు నావలి బయులులో " ఆరు శక్తిక్షేత్రాలు వున్నాయి. " షట్ చక్రములు " అంటాం. మూలాధార, స్వాధిష్ఠాన, మణి పూరక, అనాహత, విశుద్ధ, ఆజ్ఞా - ఈ ఆరు చక్రాలకు, ఆరు శక్తి క్షేత్రాలకు

ఆవల, బయలులో, బ్రహ్మరంధ్రమనెడి బాట కలదు. దానిని దశమ ద్వార మంటాం ! " నవ ద్వారే పురే దేహీ: " " శరీరానికి తొమ్మిది రంధ్రా లుంటాయి ! " అయితే పదవ రంధ్రం కూడా వుంది ! దశమ ద్వారం - అదే వైకుంఠ ద్వారం ! బ్రహ్మరంధ్రం ! ఆ బాట వెంట నడిస్తే పరమ పదం చేరుకుంటాం ! పరమపద సోపానం చేరుకుంటాం ! వైకుంఠ పదవిలో వుంటాం ! కైలాసం చేరు కుంటాం ! ప్రతి యోగి కూడానూ తన ఆరుశక్తి కేంద్రాలనూ వశపరచుకొనవలె ! తాను పరవశుడవవలె, ' పరం ' అంటే పరబ్రహ్మం ! బ్రహ్మరంధ్రమనెడి బాటలో పరబ్రహ్మ స్వరూపుల మవుతాం, మై డియర్ ఫ్రెండ్స్ ! వీరబ్రహ్మేంద్ర స్వామి వారి ఈ యొక్క పద్యరత్నానికి నా యొక్క శతసహస్ర నమస్సుమాంజలులు !

" గురుముఖాన విన్న కుండలినీశక్తి
మేలుకొలిపి యూరు మెట్లు లెక్క
దూరదృష్టితోడు దూరశ్రవణముబ్బు
కాళికాంబ ! హంస ! కాళికాంబ ! "

" గురువు ముఖత: ! " ఎవరు గురువు ? ఎవరైతే శక్తులను తాను మేలుకొలుపుకుంటున్నాడో, తాను ఆరు మెట్లు ఎక్కి ఏడవ స్థితిలో వున్నాడో, ఆయన గురువు ! సిద్ధి పొందిన వాడు గురువు ! సాధన పరిసమాప్తమయిన వాడు గురువు ! ఆ గురువు ముఖత: వినాలి ! కుండలినీ శక్తి మేలుకొలపాలి ! జాగ్రత్తగా నిద్రాణమై వున్న ఆ యొక్క శక్తిని, " ఆరు మెట్టు లెక్క " అంటే ఈ యొక్క ఆరు శక్తి స్థానములు ఛేదించి ఆ యొక్క శక్తి పైకి ప్రసరింప. అప్పుడు ఏమవుతుంది ? " దూరశ్రవణం " అంటే టెలిఫోన్ ; అంటే ఎక్కడో వున్నవి మనకు వినపడతాయి... ఎక్కడో వున్నవి మనకు కనపడతాయి. ఇవే మరి ఆత్మ యొక్క ప్రచండ శక్తికి, చిన్న నిదర్శనాలు ! చిన్న ప్రతీకలు, మై డియర్ ఫ్రెండ్స్ ! శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి ఎంత చక్కగా చెప్పారో, దివ్యదృష్టి గురించి

టెలిఫోన్ గురించి ! దివ్యశ్రవణం గురించి, టెలివిజన్ గురించి. పిరమిడ్ స్పిరిచ్యువల్ సొసైటీ మాస్టర్లు వేల మంది దివ్యదృష్టి పొందిన వారు, దివ్యశ్రవణం పొందిన వారు వున్నారు ! గంటలు గంటలు ధ్యానం చేసి ఎంతో దివ్యశ్రవణాన్ని ఎంతో దూరశ్రవణాన్ని పొందిన వారు పిరమిడ్ మాస్టర్లు.

అంతే కాకుండా ఆస్ట్రల్ ట్రావెల్, సూక్ష్మ శరీరయానం అన్నది మౌలికమైనది ధ్యాన సిద్ధులలో.

" గాలిరీతి విశ్వ గోళాలలో నుందువు " విశ్వగోళాలు అంటే అనేకమైన స్టార్స్ ! ప్లానెటరీ సిస్టమ్స్ !

" గాలిరీతి విశ్వగోళాలలో నుందు
దివుల భువుల మధ్య తిరుగ గలవు
నీవు లేనిచోట నిక్కముగా లేదు
కాళికాంబ ! హంస ! కాళికాంబ ! "

" దివుల భువుల మధ్య " అంటే ఎన్నో డైమన్షన్స్ ! హైయర్ డైమన్షన్స్ ! ఇది భూలోకమైతే దీనికన్నా పైన భువర్ లోకం ! సువర్ లోకం ! మహర్‌లోకం ! తపోలోకం, జనలోకం, సత్యలోకం - ఇవన్నీ ! రకరకాల దివులున్నాయి ! ఈ దివుల భువుల మధ్య తిరుగుతూ వుంటాం ! ఆస్ట్రల్ ట్రావెల్ కాస్మిక్ ట్రావెల్, కాజల్ ట్రావెల్.. "గాలి రీతి విశ్వగోళాలలో నుందువు ". ఈ భౌతిక శరీరంలో, భౌతిక కాయంలో మనం చిక్కుపడిపోయాం ! ఈ శరీరమే నేననుకుంటున్నాం ! ఈ శరీరం లోనే ప్రయాణమనుకుంటున్నాం. కానీ ఈ శరీరం వదిలిపెట్టేసి, సూక్ష్మం ద్వారా, కారణం ద్వారా, మహాకారణం ద్వారా ఎన్నో లోకాలలో మనం తిరుగొచ్చు ! సృష్టిలోని లోకాలకు లెక్కే లేదు ! త్రిలోక సంచారం చేయవలె, త్రికాల జ్ఞానం కలిగి వుండవలె ! "గాలి రీతి విశ్వగోళాలలో, దివుల భువుల

మధ్య తిరుగ గలవు. నీవు లేని చోటు నిక్కముగా లేదు " , ఆస్ట్రల్ ట్రావెల్ గురించి, సూక్ష్మశరీరయానం గురించి ఎంత చక్కగా చెప్పారో శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి వారు !

" చిత్త విభ్రమమున జీవేశ్వరులు వేరు
వేరటంచు దలచు వెర్రివాడు ;
కలిసియుండు గాదె ఘటమఠాకాశముల్
కాళికాంబ ! హంస ! కాళికాంబ ! "

' అహం బ్రహ్మాస్మి ' అని తెలుసుకున్నవాడే బుద్ధి వున్నవాడు ! 'ఘటాకేశ ' మంటే ఒక కుండలో వున్న 'స్పేస్ ' 'మఠాకాశ ' మంటే కుండ బయట వున్న ఆకాశం ! ఈ కుండ లోపల ఉన్న ఆకాశం, స్పేస్, కుండ బయట వున్న స్పేస్ రెండూ ఒకటే కదా ! ఒక సముద్రంలో చెయ్యి పెట్టి నీళ్ళు తీస్తే ఆ చేతిలో వున్న నీళ్ళూ, సముద్రంలో వున్న నీళ్ళు వేరు వేరా ? రెండూ ఒకటే ! కలసి వున్నాయి కదా ! " మమాత్మా సర్వ భూతాత్మా " అని తెలుసుకోవడమే ధ్యానం యొక్క చరమస్థితి, జ్ఞానస్థితి ! ఎప్పుడైతే ధ్యానం చేయమో, అప్పుడు చిత్తం విభ్రమం చెంది " నేను వేరే ! పరులు వేరే " అనుకుంటాం ! అంతా వేరే, వేరే అనుకుంటాం ! కానీ , "నేనే అంతా ; నేనే మొత్తం అంతా " అని తెలుసుకోవాలి !

" దివ్యమంగళమ్ము దేవతా బింబమ్ము
ఉల్ల మందు నున్న ఉపము గనక
యాత్రలెల్ల దిరిగి యాతన పడనేల ?
కాళికాంబ ! హంస ! కాళికాంబ ! "

మనం ఎవరమయ్యా ? ఈ శరీరం ఏమిటయ్యా ? అంటే దేవతాబింబమ్ము ! ఈ శరీరం దివ్య మంగళమైనది ! ఈ శరీరం, అత్యద్భుతమైన శరీరం, మన దగ్గర వున్నది కాదా ! రహస్య మంతా ఈ

యొక్క శరీరంలోనే వుండగా ఎక్కడో యాత్రలు తిరుగుతూంటాం ! ఎన్ని యాతనలు పడుతున్నామో లెక్కే లేదు ! పిచ్చోళ్ళు యాతన పడుతున్నారు ! పిచ్చిలేని వాడు, బుద్ధి మంతుడు తన ఇంట్లోనే తాను కూర్చుని తన సితార్ తాను వాయించుకుంటూ, తాను ధ్యానం చేస్తూ, తన M.L.A. పని చేస్తూ తాను ధ్యానం చేస్తూ, ఏ తీర్థ యాత్రలకూ వెళ్ళక్కరలేదు ! మన శరీరమే దివ్యమంగళమైన సర్వక్షేత్రం !

" వద్ద నున్న గురుని వైపు గానగలేక
వెర్రి మొద్దుల వలె వెదకు లాడి
బుద్ధి మాలి నరుల పోయిరి పోకగా
కాళికాంబ ! హంస ! కాళికాంబ ! "

" వద్ద నున్న గురుని వైపు కానగ లేక ", ఎవడున్నాడు మన దగ్గర గురువు ? మన శ్వాసే గురువు. 'ఆత్మే పరబ్రహ్మం ! ' జీవుడే దేవుడు ! శరీరమే దేవాలయం ! శ్వాసే గురువు ! "మన దగ్గర వున్న శ్వాసే గురువు. ఆ యొక్క గురువును కానక, కనలేక, వెర్రి మొద్దుల్లా ఎక్కడెక్కడో వెతకుతూ బుద్ధి మాలిన పనులు చేస్తున్నాం " అంటున్నాడు శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి !

" వెదకి వెదకి వెదకి వేసారి వేసారి
అచట నిచట లేదటంచు వెంచి
తరచి చూచి తాను తనలోన గనుగొనె
కాళికాంబ ! హంస ! కాళికాంబ ! "

" ఎక్కడెక్కడ తిరుగుతున్నాడో మానవుడు ! ఎన్ని జన్మల్లో తిరిగాడో మానవుడు ! ఎన్ని మక్కాలకు, ఎన్ని మసీదులకు, ఎన్ని చర్చీలకు, ఎన్ని దేవాలయాలకు, ఎన్ని నదులకు, ఎన్ని సముద్రాలకు, ఎన్ని స్నానాలకు పోయాడో లెక్కే లేదు !

" బయట ఎక్కడ వుంది నాయనా ?! అంతా నీ దగ్గరే వున్నది నాయనా ! అరే ! యే అందర్ కీ మామ్లా హై మేరే దోస్తోం ! యే అందర్ కీ బాత్ హై ! బాహర్ కీ బాత్ నహీ మేరే దోస్తోం " అంటున్నాడు వీరబ్రహ్మేంద్రస్వామి.

" వెదకి వెదకి వెదకి వేసారి, వేసారి ", ఎంత వెతికామో ! ఎంత అలసి పోయామో ! అక్కడ ఇక్కడ తిరిగాం ; ఇక్కడ, అక్కడ తిరిగాం ; ఎక్కడా లేడు ! " అక్కడ లేడు, ఇక్కడ లేడు, ఎక్కడా లేడు ", అని తిరిగి తిరిగి వచ్చి ఇంటికి వచ్చి కళ్ళు రెండూ మూసుకుని ' శ్వాస మీద ధ్యాస ' పెడితే ఇక్కడే వున్నాడు ! తానే పరబ్రహ్మమని తెలుసుకున్నాడు !

" ముక్కు మొగము చెక్కి మూర్తి పూజలు చేయు
తొలుత చేయు దొసగు తొలగబోదు
మనసు నిలుప జనన మరణాలు దొలగును
కాళికాంబ ! హంస ! కాళికాంబ ! "

" పనికిరాని మూర్తి పూజలు చేస్తున్నాం ! " అంటున్నాడు వీరబ్రహ్మేంద్రస్వామి. " ముక్కు మొఖం చెక్కి మూర్తి పూజలు చేయు తొలుత చేయు దొసగు తొలగబోదు ". మనమే ఒక శిలను శిల్పంగా చెక్కి దానికి పువ్వులు పెట్టి, హారతులిచ్చి, అగరుబత్తి వెలిగించి, బొట్లు పెట్టి, వలువలు చుట్టి " ఎన్ని పూజలు చేసినా ముందు చేసిన పాపాలు తొలగిపోవు కదా ! " అంటున్నాడు వీరబ్రహ్మేంద్రస్వామి ; ' దొసగు ' అంటే ' పాపం '

" మనస్సు నిలుప జనన మరణాలు తొలగును ". మనస్సు నిలిపితేనే జనన మరణాలు తొలుగుతాయి. ధ్యానం చేస్తేనే జనన మరణాలు తొలగుతాయి. అన్యథా శరణం నాస్తి ! పూజల వలన ఎంత మాత్రం లాభం లేదు ! కర్మకాండల వల్ల జీవితమంతా వ్యర్థమవుతుంది ; నష్టమవుతుంది ; మై డియర్ ఫ్రెండ్స్ ! మాస్టర్స్ ! గాడ్స్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ !

" సూత్రమెరిగి వెలుగు చూడగ చూడగ
పాపజాలమెల్ల రూపుమాయు
పూర్వజన్మ కర్మ బూడిదైపోవు
కాళికాంబ ! హంస ! కాళికాంబ ! "

' సూత్రం ' అంటే ఈ యొక్క ధ్యాన శాస్త్రం ! ఈ యొక్క శ్వాస మీద ధ్యాస !" సూత్రం యెరిగి వెలుగు చూడగా, చూడగా పాపజాలమెల్ల రూపుమాయు ; పూర్వజన్మ కర్మ బూడిదయై పోవు కాళికాంబ ", ఎన్నో జన్మల సంచితమైన పాపకర్మలన్నీ బూడిదై పోవాలంటే " జ్ఞానాగ్ని దగ్ధ కర్మాణం " అని భగవత్‌గీతలో శ్రీకృష్ణుడు చెప్తే వున్నాడు కదా ! అనుభవైక ఆత్మజ్ఞానం లోనే ఈ కర్మలు దగ్ధమవుతాయి ! కర్మలు దగ్ధమైనప్పుడే మన కర్మ పరంపర నుంచి, జన్మ పరంపర నుంచి ఒకానొక ఆత్మ విడుదల వుతుంది. మై డియర్ ఫ్రెండ్స్ ! సూత్రమంటే ' ఆనాపానసతి ' ! సూత్రమంటే ' శ్వాస మీద ధ్యాస ' ! సూత్రమంటే ' అప్పో దీపో భవ ' ! సూత్రమంటే ఉద్ధరేదాత్మనాత్మానామ్ ! "సూత్రమెరిగి వెలుగు " అంటే ' ఎన్‌లైటెన్‌మెంట్ ' ! " చూడగా చూడగా " ... సాధన చేయగా, చేయగా, చేయగా "పాపజాల మెల్ల రూపుమాయు " ఎన్ని జన్మల, ఎన్ని కర్మల పాప సంచితమంతా క్షణకాలం లో పటాపంచలవుతుంది ! సాధన చేయగా చేయగా ! పూర్వజన్మ కర్మ బూడిదైపోవు, కాళికాంబ ! హంస ! కాళికాంబ !

" చదువగలరు లోని సార మ్మెరుంగరు
చదువుల ఫల మదేమి ? సారమేమి ?
సారమైన చదువు సాధించ తరియించు
కాళికాంబ ! హంస ! కాళికాంబ ! "

" ఏవేవో B.Sc. లు, B.E. లు, M.Sc. లు, M.A. లు, Ph.D. లు, చదువుతాం. కానీ మనలోని సారం మనం తెలుసుకోలేం గదా " అంటున్నాడు. "చదువుగలరు లోని సారమెరుంగరు చదువుల ఫలమేమి ?

సారమేమి ? సారమైన చదువు సాధించు తరియించు ". సారమైన చదువు సాధించవలె, అప్పుడు తరియించవలె. " సారమైన చదువు " అంటే ఆత్మజ్ఞాన పరమైన చదువు, జ్ఞాన మానమైన చదువు. 'శ్వాస మీద ధ్యాన ' అనే చదువు.

మై డియర్ ఫ్రెండ్స్! మెడిటేషన్ ఈజ్ ది ఓన్లీ హయ్యర్ ఎడ్యుకేషన్! "చదువగలరు లోని సారమెరుంగరు : చదువుల ఫలమేమి ? సారమేమి ? - " శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి వారు మరొక చక్కని సత్యాన్ని మనకందిస్తున్నారు.

" ఏ గోదావరి పుష్కరాలూ, కృష్ణా పుష్కరాలూ, గంగా పుష్కరాలూ.. ఎక్కడ మునిగినా లాభం లేదు " అంటున్నారు వీరబ్రహ్మేంద్రస్వామి. " ఏ తీర్థం యొక్క, ఏ నది యొక్క పానం చేసినా లాభం లేదు " అంటున్నాడు వీరబ్రహ్మేంద్రస్వామి. " ఏ మంత్రం లోనూ, తంత్రం లోనూ ఏమీ మహిమ లేదు " అంటున్నాడు వీరబ్రహ్మేంద్రస్వామి. "గుణం కుదరాలి " అంటున్నాడు. తమోగుణం పోయి రజోగుణం రావాలి : రజోగుణం పోయి, సాత్వికం ; సాత్వికం పోయి శుద్ధ సాత్వికం : శుద్ధ సాత్వికం పోయి నిర్గుణం -- అదే " గుణం కుదరటం " అంటే.

" స్నానమందు లేదు, పావనమందును లేదు
మంత్ర తంత్రములను మహిమ లేదు !
గుణము కుదిరెనేని ఘనయోగి తానౌను
కాళికాంబ ! హంస ! కాళికాంబ ! "

" ఎన్ని మంత్రాలు చెప్పి వుంటామో.. ఓం భూర్భువస్సువః ! ఓం తత్సవితుర్వరేణ్యం ! భర్గోదేవస్యధీమహీ ధియో యోనః ప్రచోదయాత్ ! "

ఎన్ని మంత్రాలు చెప్పినా నాలిక ఘోష తప్ప ఆత్మ, యొక్క సంతృప్తి వుండునా ? !

మై డియర్ ఫ్రెండ్స్ ! " స్నానమందును లేదు, పావనమందును లేదు, మంత్ర తంత్రములందు మహిమ లేదు " మంత్రమంటే " మననాత్

త్రాయతే ఇతి మంత్రః " ; తంత్రమంటే " తనునాత్ త్రాయతే ఇతి తంత్రః ".

"తనువుతో ఏది చేసినా, మనస్సుతో ఏది చేసినా అది ఆత్మకు అంటదు. ఆత్మకు లభించదు ; ఆత్మకు తృప్తి లభించదు : మోక్షం రాదు ; ముక్తి రాదు ; కైవల్యం రాదు ; ఏ సాల్వేషన్ రాదు, " - అంటున్నాడు వీరబ్రహ్మేంద్రస్వామి.

తనువుతో ఏదీ చేయరాదు. మనస్సుతో ఏదీ చేయరాదు. తనువును నిలకడ చేయవలె ! మనస్సును నిలకడ చేయవలె ! ఆత్మను ప్రజ్వలం గావించవలె ! కనుక " స్నానమందు లేదు .... కాళికాంబ ! " "గుణము కుదిరెనేని " పనికిమాలిన తమోగుణం పోవలె ! పనికొచ్చే రజోగుణముండవలె ! పనికిరాని రజోగుణం పోవలె ; పనికొచ్చే సాత్వికముండవలె ! పనికిరాని సాత్వికం పోవలె ; పనికొచ్చే నిర్గుణ ముండవలె !

భగవత్‌గీత లో శ్రీకృష్ణుడు " త్రై గుణ్య విషయా వేదా నిస్త్రైగుణ్యో భవార్జున ! నిర్ద్వన్ద్వో నిత్య సత్వస్థో నిర్యోగ క్షేమ ఆత్మవాన్ ! అన్నాడు కదా ! ' శరీరవాన్ ' గా వుండకూడదు. ' మనోవాన్ ' గా వుండకూడదు, "ఆత్మవాన్ " గా వుండవలె, అప్పుడే ' బుద్ధివాన్ ' గా వుందువు " అని శ్రీకృష్ణుడు చెప్పాడు ! శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి వారు కూడా ఇదే సెలవిచ్చారు ! గుణం మార్చుకొనవలె !

" ఇలకు బిగిడి వేళ కుల మెవరికి లేదు
మొదలు శూద్రుడుగను ఫుట్టువంచు
శ్రుతులు చదువు వెనక శూద్రుండె విప్రుడౌ
కాళికాంబ ! హంస ! కాళికాంబ ! "

ప్రతి ఒక్కడూ 'నేను శూద్రుడు ', ' నేను వైశ్యుడు ', ' నేను క్షత్రియుడు ',' నేను బ్రాహ్మణుడు ' అనుకుంటున్నారు. వాస్తవానికి కులం

ఎవరకీ లేదు ! పై నుంచి ఈ ఇలకు దిగి వచ్చేటప్పుడు ఎవరికీ కులం లేదు ! "ఇలకు దిగెడు వేళ కులమెవరికి లేదు. మొదలు శూద్రుడు గను పుట్టువందు "శ్రుతులు చదువు వెనక శూద్రుండె విప్రుడౌ కాళికాంబ ! " ప్రతి ఒక్కడూ పుట్టినప్పుడు ఇక్కడ శూద్రుడే జన్మనా జాయతే శూద్రహః ! శూద్రుడు ఆత్మజ్ఞానం సాధిస్తే విప్రుడౌతాడు, బ్రాహ్మణుడౌతాడు. సాధించకపోతే అందరూ శూద్రులే ! తల్లి కడుపున పుట్టినంత మాత్రాన ఎవ్వరూ బ్రాహ్మణులు కారు ; ఎవ్వరూ వైశ్యులు కారు ; ఎవ్వరూ క్షత్రియులు కారు ! క్షాత్రం సంపాయిస్తేనే క్షత్రియుడు, ఆత్మజ్ఞానాన్ని సంపాయిస్తేనే బ్రాహ్మణుడవుతాడు మై డియర్ ఫ్రెండ్స్ ! కులమనేది మన గుణం ద్వారా వస్తుంది ; అంతేకానీ పుట్టుక ద్వారా రానే రాదు. పుట్టుక ద్వారా అందరూ శూద్రులే.

శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామిని మనమందరం తలచుకుంటున్నాం : తెలుసుకుంటున్నాం : గ్రహిస్తున్నాం : అదృష్టవంతుల మవుతున్నాం ; ముక్తపురుషుల మవుతున్నాం ; భాగ్యవంతుల మవుతున్నాం మై డియర్ ఫ్రెండ్స్ !

" కులమనేటి తెగులు కొంపలు గూల్చును
చలమనేటి తెగులు చావుదెచ్చు
కులము, చలము చంపు గురుడైన విప్రుండు
కాళికాంబ ! హంస ! కాళికాంబ ! "

చలము, అంటే చంచలమైన మన మనస్సు - మనస్సు అన్నది ఒక దగ్గర ఉండదు కదా ! ఒక పని చేయుటానికి వెళ్ళి ఆ పని చేస్తూంటే ఇంకెక్కడికో వెళ్ళిపోతుంది ! ఇంట్లో శరీరం వుంటే ఆఫీసులో వుంటుంది మనస్సు ! ఎంత చంచలమో మనస్సు ! అదే మనకు చావు తీసుకొస్తుంది ! " కులమనేటి తెగులు కొంపలు గూల్చును. చలమనేటి తెగులు చావుదెచ్చు కులము, చలము చంపు గురుడైన విప్రుండు ! " గురుడైనవాడు,

విప్రుడైనవాడు, ద్విజుడైనవాడు, ఆత్మజ్ఞాని అయినవాడు అందరి యొక్క కులాలనూ చంపుతాడు. గురువు చలాన్ని చంపుతాడు ; శిష్యుడి యొక్క చంచలమైన మనస్సును అచంచలం చేస్తాడు... ' శ్వాస మీద ధ్యాస ' అనే ధ్యాన పద్ధతి నేర్పడం ద్వారా, మై డియర్ ఫ్రెండ్స్ !

" మాటకేమి ఫలము ? మనస్సు నిల్ప ఫలమ్ము
మనసు నిలుప తేటమాట దొరకు
తేటమాట దొరక దేవతామూర్తియౌ
కాళికాంబ ! హంస ! కాళికాంబ ! "

పనికిరాని మాటలకు ఏం ఫలం వుంటుంది ? ధ్యానం చేయని వాళ్ళు, ఆత్మజ్ఞానం లేని వాళ్ళు పిచ్చి పిచ్చి మాటలు మాట్లాడుతారు. ఎవరి నోటిలోంచి ఎప్పుడైతే సరియైన మాటలు వస్తాయో , ఎవరి దగ్గర సరియైన వాక్ క్షేత్రం వుంటుందో వారే దేవతామూర్తులు ! జీసస్ క్రైస్ట్ ఏం చెప్పారు ? " What goes into the mouth that does not defileth a person ; what comes out of the mouth that defileth a person ". నోట్లోకి ఏం వెళుతుందో అది మనకు చెడుపు చేయదు. నోట్లోంచి ఏది బయటకు వస్తుందో అదే ఆత్మను చెడుపు చేస్తుంది , మై డియర్ ఫ్రెండ్స్ !

" ఆశలున్న వారికది యేది అంటదు
ఆశలుడుగ గలుగు ఆత్మశుద్ధి
ఆత్మశుద్ధి గలుగ నందును పరమాత్మ
కాళికాంబ ! హంస ! కాళికాంబ ! "

ధనాశ వున్నవారికి, పదవి యొక్క ఆశ వున్నవారికి మరి ఆత్మజ్ఞానముంటుందా ? ! ఆశలున్నవారికి అది యేదీ అంటదు. "ఆశలుడుగ గలుగు ఆత్మశుద్ధి " . " ఆత్మశుద్ధి గలుగ నందును పరమాత్మ".

" చదువుకొన్న ఫలము కుదురైన వినయమ్ము
వినయఫలము వేదవేది యగుట
వేదవేది ఫలము విశ్వమ్ము తానౌట
కాళికాంబ ! హంస ! కాళికాంబ ! "

ఓ మనిషి చదువు కున్నాడంటే నిదర్శనం ఏమిటి ? వినయమే ! వినమ్రతే ! "విద్యా దదాతి వినయం " అని చెప్పారు గదా ! Education should give humility , my dear friends ! Where there is no humility , there is no education what soever ! " చదువుకున్న ఫలము కుదురైన వినయమ్ము ; వినయఫలము వేదవేది యగుట ". ఎవడైతే వినయంగా వుంటాడో వాడు 'వేదవేది ' అవుతాడు. అంటే తాను ఇంతవరకూ తెలుసుకోలేనిది, తనకు ఇంతవరకూ తెలియనిది తెలుసుకుంటాడు ! ' వేద ' మంటే శృతి. ఇతర లోకాల నుంచి ప్రవహించే జ్ఞానం - దానిని తెలుసుకుంటాడు ; ' వేదవేది ' అవుతాడు. " వేదవేది ఫలము విశ్వమ్ముతానవుట ". ఎవడైతే ధ్యానం చేసి అతీంద్రియ జ్ఞానం దివ్యచక్షువుతో జ్ఞానం సంపాదిస్తాడో వాడు సర్వం తానవుతాడు. " అహం బ్రహ్మోస్మి " అవుతాడు , మై డియర్ ఫ్రెండ్స్ ! అదే వీరబ్రహ్మేంద్ర స్వామి వారి నిజస్థితి ! జీసస్ క్రైస్ట్ యొక్క నిజస్థితి ! మరి ఆది శంకరాచార్యుల వారి నిజస్థితి !

" కోతి పిల్ల రీతి గురువుతో నుండిన
శిష్యులకును సుంత చేటు రాదు
నమ్మి నమ్ముకున్న దుమ్ము పొలగుడురు
కాళికాంబ ! హంస ! కాళికాంబ ! "

" కోతి పిల్ల రీతి " .... కోతిపిల్ల అంటే మీకు తెలుసు. తాను తల్లిని పట్టుకుని అన్ని చెట్ల మీదకూ ఎగురుతుంది. తల్లి ఏమీ కేర్ తీసుకోదు తల్లిని కోతిపిల్ల గట్టిగా పట్టుకుంటుంది. వదిలి పెట్టేస్తే పిల్ల చచ్చిపోతుంది.

గురువుతో వున్న శిష్యుడు అలాగే పట్టుకోవాలి ! " కోతిపిల్ల రీతి గురువుతో నుండిన శిష్యులకును నుంత చేటురాదు : నమ్మి నమ్ముకున్న దుమ్ము పాలగుదురు ". " ఎవరైతే గురువును నమ్మరో , గురువును ఆశ్రయించరో, గురువు యొక్క బోధనలను స్వీకరించరో వారు దుమ్ము పాలవుతారు "... ఎంత పచ్చిగా చెప్పాడో శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి! కోతిపిల్ల లాగా వుండాలి ! శిష్యుడు గురువును అంటిపెట్టుకుని వుండవలె ! అప్పుడు ఎంతైనా సాధిస్తాడు. " నుంత చేటు రాదు " అంటున్నాడు.

" సర్వమతములందు సారమ్ము గ్రహియించి
ఐకమత్య మార్గ మనుసరించి
క్రించు దనము మాని ప్రేమించుకొన మేలు
కాళికాంబ ! హంస ! కాళికాంబ ! "

" అన్ని మతాల లోని సారమూ ఏకమే ! అన్నిటినీ గ్రహించవలె ! ఐకమత్య మార్గం అనుసరించవలె ! అల్పమైన పనులు మాని పరస్పరం ప్రేమించుకొనవలె ! " అంటున్నాడు శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి.

" జనన మరణ దుఃఖ సాగరమ్మున నుండి
పరమ పదము చేర్చు గురువరుండు
నిత్యసత్యమైన ప్రత్యక్ష దైవమ్ము
కాళికాంబ ! హంస ! కాళికాంబ ! "

గురువు శరీరంలో కనబడుతున్నాడు ; జనన మరణాలలో తానున్నాడు కానీ, జనన మరణాలు దాటిన వాడు ఆయన ! ఇతరుల కోసం తాను జనన మరణాలలో వచ్చినవాడు ! నవ్వుకుంటూ జీవిస్తున్నాడు !

శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి " గురువు ప్రత్యక్షదైవం " అంటున్నాడు ! " తాను తరించినా ఆయన శరీరధారుడైన ఇతరులకు, కర్మబద్ధులకు మార్గం చూపించటం కోసం శరీరధారి అయ్యాడు ! అంతేకానీ అతనికి

ఏ శరీరమూ లేదు. ఏ జన్మా లేదు. ఏ కర్మా లేదు " అంటున్నాడు వీరబ్రహ్మేంద్రస్వామి.

" ధర్మ రహితులెల్ల తాత్కాలికమ్ముగా
భోగ భాగ్యములను పొందవచ్చు
ఆత్మలోని బాధలంతలింతలు గావు
కాళికాంబ ! హంస ! కాళికాంబ ! "

ధర్మం చేయని వాళ్ళంతా తాత్కాలికంగా " మేము చాలా బాగా వున్నాం ' అనుకుంటారు. కానీ వారి లోపల చూస్తే ఎంత కుళ్ళిపోయి వున్నారో ! వారు ఎంత బాధలు ఆత్మపరంగా అనుభవిస్తున్నారో లెక్కే లేదు, మై డియర్ ఫ్రెండ్స్ !

" బుజము గాల్చుకొన్న బుజముపై
పోగువేసికొన్న ముక్తి రాదు
నేను మేను లోన నేనెరింగిన ముక్తి
కాళికాంబ ! హంస ! కాళికాంబ ! "

భుజం కాల్చుకుంటే, భుజం పై జందెపు ప్రోగు వేసుకుంటే ముక్తి వస్తుందని అనుకుంటున్నారు ఈ పిచ్చోళ్ళు ! ఎంతటి పిచ్చోళ్ళు ! జందెపు పోగు వేసుకుంటే ముక్తి రాదు. " నేను మేను లోన నేనెరింగిన ముక్తి" ; ఈ ' మేను ' లో ఒక ' నేను ' వుంది ; ' నేను ' లో మరొక ' నేను ' వుంది. అది తెలుసుకున్నప్పుడు ముక్తి ! మేను లోపల ' అహంకార 'మనే జీవుడు. లోపల ' సర్వాత్మ ' అనే మరొక ' నేను ' వున్నది ? " ఆ ' నేను ' ను తెలుసుకుంటే ముక్తిరా నాయనా " ! అంటున్నాడు శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి.

" పాటి మానవులకు సాయమ్ము పడబోక
నల్లరాళ్ళు తెచ్చి గుళ్ళుకట్టి
మ్రొక్కులిడిన బ్రతుకు చక్కపడంబోదు
కాళికాంబ ! హంస ! కాళికాంబ ! "

సాటి మానవునకు నువ్వు సాయం చెయ్యాలి; అంతేకానీ ఏవేవో నల్లరాళ్ళు, తెల్లరాళ్ళు, ఎర్రరాళ్ళు తీసుకువచ్చి గుడులు కట్టి, మ్రొక్కుబడులు పెడితే బ్రతుకు చక్కపడుతుందా ? !

" అటవికుల కెల్ల ఆధ్యాత్మ తత్త్వమ్ము
బోధ చేసి పూర్ణ పురుషులుగను
తీర్చి దిద్దువారె దేవతామూర్తులు
కాళికాంబ ! హంస ! కాళికాంబ ! "

" అటవికుల కెల్ల " అంటే " నాగరికం లేని , చదువు రాని, ఆత్మజ్ఞానం లేని, బుద్ధిలేని వారందరికీ " అని అర్థం . " అటవికుల కెల్ల ఆధ్యాత్మ తత్త్వమ్ము బోధచేసి పూర్ణ పురుషులుగను తీర్చిదిద్దువారె దేవతామూర్తులు ". పిరమిడ్ మాస్టర్లందరూ దేవతామూర్తులు గదా ! అందరికీ " హింసా ఛోడో హంసా పకడో " అని చెపుతున్నారు గదా ! "శ్వాస మీద ధ్యాస " వుంచమని చెపుతున్నారు గదా ! పిచ్చి పిచ్చిగా పనికిరాని మాటలు మాట్లాడవద్దంటున్నారు గదా ! కళ్ళు రెండూ మూసుకుని గంటలు గంటలు ధ్యానం చేయమని చెపుతున్నారు గదా ! వీరే కదా దేవతామూర్తులు !

" చాలగలదు హింస సంసారమందున
పసిడి యందు హింస ప్రబలి యుండు
హింస చేతునన్న నిక ముక్తి లేదయా !
కాళికాంబ ! హంస ! కాళికాంబ ! "

' పసిడి ' అంటే బంగారం ! ఎవరు డబ్బు వెంటపడతారో ఎవరు బంగారం వెంటపడతారో , మరి వారు ఎంత హింస చేస్తారో ! ప్రబలి వుంటుంది హింస వారి దగ్గర ! చూశారా " చాలగలదు హింస. సంసారమందు " ఈ ప్రపంచం అంతా హింసామయమే గదా ! " పసిడి యందు హింస ప్రబలియుండు ". జీసస్ క్రైస్ట్ ఏమన్నాడంటే " ఒక ఒంటె ఒక సూది బెజ్జంలో నుంచి పోవచ్చునేమో కానీ ఒక ధనవంతుడు

మాత్రం ముక్తిమార్గం పొందలేడు కదా ! " దీనినే వీరబ్రహ్మేంద్రస్వామి ఇలా చెప్పాడు : " పసిడి యందు హింస ప్రబలి యుండు : చాలగలదు హింస సంసారమందున "

" పరశరీరములను స్వశరీరమట్లుగా
తలచువాడు హింస సలుపబోడు:
హింస సలుపనట్టి ఇంగితజ్ఞుడె బ్రహ్మ
కాళికాంబ ! హంస ! కాళికాంబ ! "

హింస సలుపనట్టి వాడే, ఇంగితజ్ఞుడే, అలాంటి మాస్టరే బ్రహ్మ ! బ్రహ్మ ' అంటే సృష్టికర్త ! మూల చైతన్యం ! "హింసా ఛోడో, హంసా పకడో," " హింసా ఛోడో , హంసా పకడో," అని ఎలుగెత్తి ఘోషిస్తున్నాయి కదా పిరమిడ్ ధ్యాన కేంద్రాలు ! మై డియర్ ఫ్రెండ్స్ , ఈ రోజు నుంచి హింసను వదిలేయండి, హంసను పట్టుకోండి ' హింస ' అంటే మాంసభక్షణ, యే జంతువునూ చంపరాదు. ఈ ప్రపంచంలో, ఈ సృష్టి లో వున్న సకల జీవరాసులు, జంతువులు, పక్షులు మన సోదరులు. మన తోబుట్టువులు మై డియర్ ఫ్రెండ్స్ ! " ఎవ్వరూ కూడానూ మాంసం తినరాదు. కోడి, మేక, చేప, రొయ్య, రామచంద్రా ! ఎంత నికృష్టులో.... అంటున్నారు వీరబ్రహ్మేంద్రస్వామి !

" జీవులను వధించి జీవికి వేసినా
జీవ దోషములను జిక్కుపడును :
జీవహింస చేత దిక్కునా మోక్షంబు ?
కాళికాంబ ! హంస ! కాళికాంబ ! "

" రామచంద్రా ! ఏం మనుష్యులో ! ఏం రాక్షసులో ! గుళ్ళకు వెళతారు, చికెను తింటారు ! మసీదు కెళతారు, మటను తింటారు ! రామచంద్రా ! వీళ్ళంతా మానవత్వం ? ఇదంతా రాక్షసత్వం ! "

ఈ విధంగా, మై డియర్ ఫ్రెండ్స్ !..... ఈ రోజు ఎంత విస్తారంగా శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి వారి, శ్రీ పోతులూరు వీరబ్రహ్మేంద్రస్వామి వారి ఈ యొక్క విశేషమైన ప్రబోధాలను ఎంత చక్కగా శ్రవణం చేశామో !

మై డియర్ ఫ్రెండ్స్ ! మై డియర్ మాస్టర్స్ ! మై డియర్ గాడ్స్ ! సకల వేదసారమే వీరబ్రహ్మేంద్రస్వామి వారి మతం ! సకల మతాల సారమే శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి వారి బోధన ! సకల ధ్యాన శాస్త్రసారమే వీరబ్రహ్మేంద్రస్వామి వారి యొక్క అభిమతం ! వీరబ్రహ్మేంద్రస్వామి వారి ఆత్మ అనుభవాలే వారి యొక్క జీవితానికి దర్పణం ! వారు అకుంఠిత ధ్యానసాధన చేసి చివరికి సజీవ సమాధి చెందారు ; మరి వారు సశరీరంగా ఒక గృహంలో దిగి పైన తన తల మీద తలుపు మూయించారు. రాళ్ళు పెట్టించుకున్నారు.

మై డియర్ ఫ్రెండ్స్ ! మై డియర్ మాస్టర్స్ ! మై డియర్ గాడ్స్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ! అందరూ కడప జిల్లాలోని " బ్రహ్మం గారి మఠం " లోని ఆ యొక్క వీరబ్రహ్మేంద్రస్వామి వారి మఠానికి పోయి ధ్యానం చేయండి. సకల గురువులూ మీ దగ్గరకు వస్తారు.

మై డియర్ ఫ్రెండ్స్ ! పిరమిడ్ ధ్యాన కేంద్రాలే వీరబ్రహ్మేంద్రస్వామి వారి యొక్క మఠాలు. పిరమిడ్ స్పిరిచ్యువల్ సొసైటీలే వీరబ్రహ్మేంద్రస్వామి వారి యొక్క మఠాలు. పిరమిడ్ స్పిరిచ్యువల్ సొసైటీలే వీరబ్రహ్మేంద్రస్వామి వారి యొక్క కేంద్రాలు.

ఈ రోజు మనమందరం ఆత్మజ్ఞానం సారాన్ని గ్రహించాం. ప్రతి ఒక్కళ్లం? చేతుము గాక ! అందరమూ దివ్యదృష్టి సంపన్నులం అవుదాము గాక ! మనం కూడా జగత్ గురువులం అవుదము గాక !


" ధ్యానాంధ్రప్రదేశ్ " 2004 సంవత్సరం కల్లా చేసుకున్నాం !

" ధ్యానభారతం " 2008 సంవత్సరం కల్లా చేసుకున్నాం !

" ధ్యాన ప్రపంచం " 2012 సంవత్సరం కల్లా వచ్చుగాక !

బ్రహ్మర్షి పత్రీజీ

*****



# బ్రహ్మర్షి పత్రీజీ

ధ్యాన లహరి పబ్లికేషన్స్